- నేరం చేస్తే ప్రజ్వల్‌పై చర్యలు తీసుకోండి: దేవెగౌడ
- అమెరికాలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు
- బెంగాల్ రాజ్‌భవన్ ఉద్యోగులపై కేసు నమోదు
- చేతి గోళ్లపై చారలు.. క్యాన్సర్‌కు సంకేతం
- బీజేపీకి ఆరెస్సెస్‌తో పనిలేదు: జేపీ నడ్డా

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 19.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 345 ‖ వెల (Price) రూ.8.00

ఏకాదశి

ఆదివారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-42. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి పగలు 1-51 వరకు. నక్షత్రం: హస్త రాత్రి 3-16 వరకు. వర్జ్యం: ఉదయం 9-47 నుంచి ఉదయం 11-36 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-04 నుంచి సాయంత్రం 6-41 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-57 నుంచి సాయంత్రం 5-49 వరకు. అమృతకాలం: రాత్రి 8-32 నుంచి రాత్రి 10-20 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..




## మీ పార్టీ ఆఫీసుకే వస్తాం దమ్ముంటే అరెస్ట్ చేస్కోండి

ప్రధాని మోదీకి కేజ్రీవాల్ సవాల్

నేడు బీజేపీ ఆఫీసు ముట్టడి

› 7



## కిర్గిజ్‌స్థాన్‌లో విదేశీ విద్యార్థులపై దాడులు

భారత విద్యార్థులకు గాయాలు

అందరూ హాస్టళ్లలోనే ఉండండి

అవసరమైతే సంప్రదించండి

భారత ప్రభుత్వం సూచన

› 7



## ఐదో దశ పోలింగ్ రేపే

బరిలో రాహుల్‌గాంధీ, రాజ్‌నాథ్ సింగ్, స్మృతి ఇరానీ

› 7



## 'హెచ్-1బీ'తో టెకీల బంధానికి తెర!

వీసా దరఖాస్తులను తగ్గిస్తున్న టాప్ ఇండియన్ కంపెనీలు

8 ఏండ్లలో 56 శాతం కోత

› 7



## సింగపూర్‌లో మళ్లీ కొవిడ్

వారం రోజుల్లోనే 26 వేల కేసులు నమోదు

వచ్చే 4 వారాల్లో గరిష్ఠస్థాయికి

మాస్కులు లేకుండా బయటకు రావొద్దు: ఓంగ్ యే కుంగ్

› 7









- ఎడతెగని వర్షం.. మొలకెత్తిన 'నష్టం'



అకాలవర్షం అన్నదాతను కోలుకోలేని దెబ్బతీస్తున్నది. మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వానలు రైతన్న కంటిమీద కునుకును దూరం చేస్తున్నాయి. కల్లాలు, కేంద్రాల్లోని వడ్లు కండ్లముందే తడిసి ముద్దవుతుంటే రైతుకంట కన్నీటి ధారలు వర్షిస్తున్నాయి. వడ్లు కొంటామన్న సర్కారు ప్రకటనలు కాగితాలకే పరిమితమవుతుంటే అన్నదాత బతుకులు ఆగమవుతున్నాయి. కామారెడ్డి మండలం క్యాసంపల్లిలో రెండురోజుల క్రితం కురిసిన వర్షానికి తడిసి మొలకలెత్తిన ధ్యాన్యాన్ని ఎత్తుతున్న మహిళా రైతు అనసూయ. › 2

# రైతుబంధు జూన్‌లోనే ఇవ్వాలి

- ఎకరాకు 7,500 విడుదల చేయాలి
- తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలి
- బోనస్ పథకం బోగస్‌గా మారింది
- సన్నాలకే బోనస్ అని ముందు చెప్తే కాంగ్రెస్‌కు డిపాజిట్లు రాకపోయేవి
- బోయినపల్లి వినోద్‌కుమార్ ఆగ్రహం



హైదరాబాద్, మే 18 (నమస్తే తెలంగాణ): వానకాలం సీజన్ రైతుబంధు నిధులను జూన్ మొదటివారంలోనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు ఎకరాకు రూ.7,500 చొప్పున విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. యాసంగి పంట రైతుబంధు డబ్బులను పంట కోతకు వచ్చే సమయంలో ఇచ్చారని, వానకాలం పంటకు అలా జరగకుండా చూడాలని కోరారు. శనివారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో › 3వ పేజీలో

ఉన్న బియ్యం అమ్మి... సన్న బియ్యం కొని..

# ఖజానాకు కన్నం!

## బహిరంగ మార్కెట్లో సన్న బియ్యం ధర రూ.42

## గ్లోబల్ టెండర్ ద్వారా కిలో రూ.57కు కొనుగోలు

### పౌరసరఫరాలశాఖలో గోల్‌మాల్

- 2.20 లక్షల టన్నుల సేకరణతో రూ.330 కోట్ల నష్టం
- చేతిలోని సన్నధాన్యం కిలో రూ.22.59కి విక్రయం
- ధాన్యాన్ని బియ్యంగా మార్చితే అయ్యే ఖర్చు రూ.37
- కిలో రూ.20 చొప్పన రూ.200 కోట్ల వరకూ నష్టం
- ఈ నష్టాలు ఎవరికి లాభం చేకూరుస్తున్నాయో చెప్పాలి
- ధాన్యం కొన్న సంస్థల నుంచే సన్నబియ్యం కొనుగోలు
- సంస్థలు, అధికారులు, ప్రభుత్వ పెద్దలు కుమ్మక్కయ్యారా?
- ఇది భారీ కుంభకోణం అంటూ ప్రతిపక్షాల ఆరోపణలు

హైదరాబాద్, మే 18(నమస్తే తెలంగాణ): సన్నబియ్యం కొనుగోలు వ్యవహారంలో భారీగా అక్రమాలకు తెరలేచినట్టు పౌరసరఫరాల సంస్థలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. సన్న ధాన్యం టెండర్ల వెనుక గూడుపుఠాణీ జరిగినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ప్రతిపక్షాలు కూడా గ్లోబల్ టెండర్ల మాటున భారీ కుంభకోణానికి తెరతీశారంటూ తీవ్రమైన ఆరోపణలు గుప్పిస్తున్నాయి. బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకే లభించే అవకాశం ఉన్నప్పటికీ గ్లోబల్ టెండర్ల పేరుతో ఎక్కువ ధరకు కొనడం వెనుక మతలబు ఏంటని బీఆర్‌ఎస్, బీజేపీ ప్రశ్నిస్తున్నాయి. పౌరసరఫరాల సంస్థ వద్ద ఉన్న సన్న వడ్లను అగ్గువకే అమ్మి.. ఇప్పుడు అధిక ధరకు బియ్యం కొనుగోలు చేయడం వెనుక మతలబు ఏమిటని నిలదీస్తున్నాయి. ధాన్యం కొనుగోలు చేసిన సంస్థలకే సన్న బియ్యం సరఫరా చేసే టెండర్లు కట్టబెట్టడం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పౌరసరఫరాల సంస్థ నిర్ణయాల వల్ల ప్రభుత్వానికి రూ.530 కోట్ల నష్టం వాటిల్లే అవకాశం ఉన్నదని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి › 3వ పేజీలో



## పౌరసరఫరాలశాఖలో 1000 కోట్ల కుంభకోణం

- వడ్లు, సన్నబియ్యం టెండర్లలో గోల్‌మాల్
- కుంభకోణంలో రేవంత్, ఉత్తమ్ పాత్ర
- టెండర్లపై సోమవారం సీఎస్‌కు ఫిర్యాదు
- ధాన్యం తరలింపునకు కొనుగోలు సంస్థకు మరింత సమయమిస్తే న్యాయపోరాటం
- పెద్ది సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌సింగ్ వార్నింగ్

› 3

# 'క్యాబినెట్' హంగామా

- ఈసీ నుంచి అనుమతి రాలేదన్న సర్కారు
- అటు ఎమ్మెల్సీ ఎన్నికకు ముమ్మర ప్రచారం
- మరోవైపు అమల్లో లోక్‌సభ ఎన్నికల కోడ్
- 11 మంది మంత్రుల్లో ముగ్గురు లేనే లేరు
- ఐనా మంత్రివర్గ సమావేశమంటూ ప్రచారం
- ఎజెండాను ముందే లీక్ చేసిన ప్రభుత్వం
- అనుమతికి ఢిల్లీ వెళ్తామని తాజా ప్రకటన

**ఇది కదా పక్కా ప్రణాళిక అంటే. ఓ వైపు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నది. 27న ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాకు చెందిన గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరగాల్సి ఉన్నది. కోడ్ అమల్లో ఉండగా క్యాబినెట్ భేటీకి ఈసీ అనుమతించదని తెలుసు. అయినా సరే క్యాబినెట్ భేటీ అంటూ ప్రభుత్వం హంగామా చేసింది. రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, వానకాలం పంటల ప్రణాళికతోపాటు రైతులకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించనున్నట్టు అనుకూల మీడియాకు లీకులిచ్చింది. తీరా ఇప్పుడు ఈసీ నుంచి అనుమతి రాలేదంటూ చిలుకపలుకులు పలుకుతుండటంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతున్నది.**

హైదరాబాద్, మే 18 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. శనివారం నిర్వహించాలనుకున్నప్పటికీ ఎన్నికల కమిషన్ అనుమతి రానందున క్యాబినెట్ భేటీని వాయిదా వేస్తున్నట్టు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించుకునేందుకు అనుమతించాలని ఎన్నికల సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. శనివారం సాయంత్రం 7 గంటల వరకు ఈసీ అనుమతి కోసం వేచి చూశామని, అనుమతి రాకపోవడంతో సమావేశం కాలేకపోయినట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఈసీ అనుమతి కోసం ప్రయత్నిస్తున్నామని, సోమవారం నాటికి అనుమతి రాకపోతే ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలవాలని యోచిస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఒకవేళ అనుమతి వచ్చి ఉంటే, రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, వానకాలం పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించాలని ఎజెండా సిద్ధం చేసినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈసీ అనుమతి లేకపోవడంతో రైతుల సంక్షేమం, అత్యవసరమైన అంశాలపై చర్చించలేకపోయామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణతోపాటు రాష్ట్ర విభజన జరిగి పదేండ్లు పూర్తి కావడంతో ఇప్పటివరకు రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న అంశాలను › 5వ పేజీలో

## బరాజ్‌లపై మళ్లీ అధ్యయనం!



- సీడబ్ల్యూపీఆర్‌ఎస్‌తో చేయించాలని నిర్ణయం
- ఇరిగేషన్ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- కాళేశ్వరం బరాజ్‌లను పరిశీలించాలని ఆదేశాలు
- ఎన్డీఎస్‌ఏ కమిటీ సిఫారసుల అమలుపై చర్చ

› 6



ఎప్‌సెట్-2024 పరీక్ష ఫలితాలు విడుదల చేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆర్ లింబాద్రి

## ఎప్‌సెట్‌లో అమ్మాయిలదే హవా

- ఇంజినీరింగ్‌లో 5.36 % తగ్గిన ఉత్తీర్ణత
- అగ్రికల్చర్, ఫార్మసీలో 3.35 % వృద్ధి
- టాప్ టెన్ ర్యాంకుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు చెరి సగం
- త్వరలోనే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం
- ఎప్‌సెట్-2024 ఫలితాలు విడుదల చేసిన విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి వెంకటేశం

› 6

# భారతి బిల్డర్స్ ప్రీలాంచ్ దగా

- రూ.60 కోట్లు వసూలు చేసి 350 మందిని మోసగించిన సంస్థ
- ఆ ప్రాజెక్టు భూమిని వేరే పార్టీకి అమ్మి మరో రూ.100 కోట్లు దోపిడీ
- సంస్థ చైర్మన్ సహా ముగ్గురి అరెస్టు



పోలీసుల అదుపులో నిందితులు

**మొన్న సాహితీ ఇన్‌ఫ్రా.. నిన్న వాసవి బిల్డాక్స్.. తాజాగా భారతి బిల్డర్స్.. సొంతింటి కలను నెరవేర్చుకోవాలనే సామాన్యుడి బలహీనతను ఆసరాగా చేసుకొని ఆడుకుంటున్న రియల్ ఎస్టేట్ సంస్థలివి. ఆకర్షణీయమైన బ్రోచర్లు, గ్రాఫిక్ డిజైన్లతో అందమైన భవంతులు, అద్భుతమైన సౌకర్యాలు కల్పిస్తామంటూ కల్లబొల్లి కబుర్లు.. అంతకుమించి భారీ కమీషన్లతో ఏజెంట్ల నియామకం.. ఇంకేముంది! గాలిలో మేడలు కట్టి అందినంత డిపాజిట్ల రూపంలో దండుకోవడమే పనిగా మారింది. ఇలా హైదరాబాద్ నగరంలో తాజాగా మరో భారీ రియల్ మోసం వెలుగుచూసింది.**

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 18 (నమస్తే తెలంగాణ): ఒకటీ.. అరా కాదు! ఏకంగా జనం నుంచి రూ.60 కోట్లు వసూలు చేసిన భారతి బిల్డర్స్ బోర్డు తిప్పేసింది. ప్రకటించిన ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించకపోవడం ఒక వంతైతే, అందుకు కేటాయించిన భూమిని మరో పార్టీకి విక్రయించి ఆ మొత్తాన్ని కూడా దండుకున్నారు. మూడేండ్లపాటు ఆశగా ఎదురుచూసిన బాధితులు ఇక ఓపిక నశించి సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. విచారణ జరిపిన సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు ఎట్టకేలకు శనివారం భారతి బిల్డర్స్ చైర్మన్ దూపటి నాగరాజు, మేనేజింగ్ డైరెక్టర్ మల్పూరి శివరామకృష్ణ, సీఈవో తొడ్డాకుల నర్సింహారావును అరెస్టు చేశారు.

**మాటలతో బురిడీ.. డిపాజిట్ల గారడీ**

ఆర్థిక నేరాల విభాగం డీసీపీ కే ప్రసాద్ కథనం ప్రకారం.. దూపటి నాగరాజు, మల్పూరి శివరామకృష్ణతో కలిసి 2021లో 'భారతి బిల్డర్స్' పేరుతో భవన నిర్మాణ సంస్థను స్థాపించారు. మాదాపూర్‌లో ప్రధాన కార్యాలయాన్ని తెరిచారు. మేడ్చల్‌లోని కొంపల్లిలో 6.23 ఎకరాల విస్తీర్ణంలో రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు ఫ్లాట్లను నిర్మించి విక్రయించేందుకు నిర్ణయించారు. చదరపు అడుగు రూ.3,200 చొప్పున రేటు నిర్ధారించి ఆకర్షణీయమైన బ్రోచర్లను ముద్రించారు. భారీ ఎత్తున ప్రచారం నిర్వహించడంతోపాటు మాదాపూర్‌లోని ప్రధాన › 5వ పేజీలో

# ఉద్యోగులు కుతకుత!

- జూలై వస్తే 5 డీఏలు బకాయి
- పట్టించుకునే నాథుడు కరువు
- కేసీఆర్ ఇచ్చిన డీఏ కూడా పెండింగ్
- ఈసీ అనుమతించినా సాచివేత
- రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌పైనా మౌనం
- పీఆర్సీ గడువు పూర్తి.. నివేదికెప్పుడు?
- 317 జీవోపై స్పష్టతలేని ఉపసంఘం
- బదిలీలపై రాష్ట్ర సర్కారులో అస్పష్టత

*'తెలంగాణలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నూతన వేతన సవరణ (పీఆర్సీ)లో తగిన న్యాయం చేస్తాం. నాలుగు పెండింగ్ డీఏలపై, డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఉద్యోగాలపై ఈ నెల 12న మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం. సీపీఎస్ రద్దును పరిశీలిస్తాం. బదిలీలు, పదోన్నతులు కల్పిస్తాం. కేసీఆర్ ప్రభుత్వం సంఘాలపై కక్షగట్టి వాటిని రద్దు చేస్తే.. ప్రజలు ఆ సర్కారును గద్దెదించారు. ప్రభుత్వ శాఖల వారీగా సంఘాలు ఉండాల్సిందే. ఇద్దరు, ముగ్గురితో కొన్ని రిజిస్టర్డ్ సంఘాలు ఉంటాయి. అలాకాకుండా గుర్తింపు సంఘాలను ఎన్నుకోవాలి. వాటితో మంత్రివర్గ ఉపసంఘం శాఖల వారీగా సమావేశాలు నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటుంది.*

*-2024 మార్చి 10న ఎంసీహెచ్‌ఆర్డీలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాలతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి*



హైదరాబాద్, మే 18 (నమస్తే తెలంగాణ): కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్టుగా తమ పరిస్థితి మారిందని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు వాపోతున్నాయి. వారితోపాటు కార్మికులు, పెన్షనర్లు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కొత్త హామీలు దేవుడెరుగు ఎన్నికల ముంగిట ఇచ్చిన హామీలనూ అమలు చేయడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల సంఘం అనుమతించినా గతంలో కేసీఆర్ విడుదల చేసిన డీఏను చెల్లించేందుకూ కాంగ్రెస్ సర్కారుకు చేతులు రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. తమకు న్యాయంగా దక్కాల్సిన సౌకర్యాలను కల్పించకపోగా 'మీరే చూస్తున్నారుగా..' › 5వ పేజీలో